## రిటైల్ ధరకే ఎరువులు అమ్మాలి.. లేకుంటే లైసెన్స్ రద్దు

**మిర్యాలగూడ నవభూమి జూలై 8:–** కాంప్లెక్ ఎరువు, యూరియాలను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని,అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకే యూరియాను విక్రయించాలని, అధికంగా అమ్మితే లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రవాణా చార్జీల బారం పడుతుందని యూరియా విక్రయించకుండా ఉండకూడదని, నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా, డీఏపీలను రైతులు ఎక్కువగా వాడుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో 70 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు 8,000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మంగళవారం నాటికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల, డీలర్ల, ఎన్డిసిఎంఎస్ వద్ద అందుబాటులో ఉందని, పదివేల వరకు మార్క్ఫెడ్ గోదాంలో నిల్వ ఉందని చెప్పారు. వెయ్యి టన్నుల యూరియా కంపెనీల వద్ద నిల్వ చేసుకున్నారని, ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్నామని జిల్లాలో యూరియా కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏడీఏ డి.సైదానాయక్, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జవహర్‌బాబు ఉన్నారు.



## 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

### అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి



**మిర్యాలగూడ నవభూమి జూలై 8:–** దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని, విజయవంతం చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మిలు మంగళవారం మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన విరమించాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

## ట్రంప్‌లా వ్యవహరిస్తున్న మోడీ

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 8:–** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రంప్ చెప్పినట్టు మోడీ చేస్తున్నాడని ఆరోపించారు.కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటిందని అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాడని, ట్రంప్ లా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వాలకు తీసిపోనీ విధంగా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైనది కాదన్నారు. మోడీ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ఒకపక్క చెపుతూనే మరొక తెలంగాణలో 10 విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందనీ తక్షణమే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు, ఉపాధి కూలీలు, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, నాయకులు బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, పి.సత్యనారాయణరావు, కోటి రెడ్డి, పిల్లుట్ల సైదులు చౌగాని వెంకన్న పాల్గొన్నారు.

## దివంగత సీఎం వైఎస్ఆర్ జయంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్







**మిర్యాలగూడ నవభూమి, జూలై 8:–** దివంగత సీఎం, కాంగ్రెస్ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని ఆయన విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి అంతం లేనిదన్నారు. వారు అందించిన పరిపాలన, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వారు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం, అలాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు. వారి స్థానాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరు వారికి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ తరుపున ఘన నివాళులన్నారు. ఆయన స్ఫూర్తితో మేమంతా ప్రజా సేవలు చేస్తున్నామన్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశార.,కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమారి కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడ్డి శేఖర్ రెడ్డి, సక్కుబాయి, బి.శ్రీనివాస్, యాదగిరి, ఎండి.మోయిజ్, ఉబ్బపల్లి కాశయ్య, నాగునాయక్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ అజహర్, సోమీదేవి, లలిత బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బిఎల్ఓలు బాధ్యతగా పని చేయాలని లేకుంటే కఠిన చర్యలు

- 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్






**మిర్యాలగూడ నవభూమి, జులై 8:–** బూత్ లెవెల్ ఆఫీసర్లు బాధ్యతగా పని చేయాలని తప్పులు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలసి ఉంటుందని, శిక్షార్హులవుతారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మిర్యాలగూడ నియోజకవర్గం లోని పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదు,మార్పులు చేర్పులు, బిఎల్ఓ యాప్ తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్ ఇంటికి వెళ్లి మర్యాదగా మాట్లాడి నమోదు కాని వారి పేరు తెలుసుకుని నమోదు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకోవాలని కోరారు. భారత లరాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి జులై, జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుం దన్నారు. ప్రతి బిఎల్ఓ వారి బూత్ పరిధిలో ఉన్న అన్ని విషయాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండి ఫామ్ 6, 7, 8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహనతో క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో డిఎఓ, తహశీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి, సైదిరెడ్డి, ఉస్మాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.సత్యనారాయణ, టి.రామకృష్ణ, ఎఎస్ఓ రవీందర్రెడ్డి సూపర్వైజర్లు అబ్బాస్, బుర్రా, బిఎల్వోలు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్






**మిర్యాలగూడ నవభూమి జూలై 8:–** వర్షాకాలం సందర్భంగా పట్టణ పరిశుభ్రతకు అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ మీటింగ్ హాలులో పారిశుధ్య, వాటర్ వర్క్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. పరిసరాల్లో మురుగు నీటి నిల్వలు ఉంటే దోమలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాపించే అవకాశాలుంటాన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని ఆయన కోరారు. వర్షాకాలం అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలుంటాయి అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లను స్థానిక డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి కోరారు. ఎవరైనా జ్వరాల బారిన పడితే తమకు, మునిసిపల్ అధికారులకు తెలపాలని కోరారు. సమావేశంలో డిఇఇ బి.వెంకన్న, అర్బన్ పిహెచ్సి డాక్టర్లు నిపుణ్, జానకిరాములు, మేనేజర్ రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

## గిరిజన తండాలో తొలిపూజలు అందుకున్న శీతల భవాని



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండాలో గ్రామంలో ఈరోజు ఏడుగురు అవతారం ఎత్తి గిరిజన తండాలలో తొలి పూజలు అందుకున్న శీతల భవాని అమ్మవారు పండుగ ఈరోజు గిరిజనులు అంగరంగ వైభవంగా నిర్వహించారు గిరిజన పెద్దలు గ్రామ నాయకులు యువకులు మహిళలు అందరూ కలిసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శీతల భవాని అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆషాడ మాసం చాందిని రాత్ లో నిర్వహించుచున్న తొలి పండగలో గ్రామంలో పాడిపంట మంచిగా పండాలని పశు సంపద విద్యా వ్యాపారం చల్లగా ఉండాలని అమ్మవారి దగ్గర ముక్కు నిర్వహించి తొలి బోనం సమర్పించి గుగ్గిళ్ళు నైవేద్య ం పోలు పండ్లు ఎండుమిర్చి ఉల్లిగడ్డ పొట్టేలు నెత్తురుతో అమ్మవారికి ముక్కు చెల్లించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగులోతు వెంకట్రామ నాయక్ బానోతు సైదా నాయక్ రమేష్ నాయక్ నరేందర్ నాయక్ నాగు నాయక్ సందీప్ నాయక్ జయరాం నాయక్ రామకోటి నాయక్ జలంధర్ సుక్కో బాలకృష్ణ నాగేశ్వరావు నట్టు జయరామ్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహనగర్‌లో ఘనంగా గోరింటాకు ఫెస్టివల్



**మహబూబాబాద్ టౌన్ జూలై 8, నవభూమి ప్రతినిధి:** ఆషాఢ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలోని స్నేహనగర్ కాలనీలో గోరింటాకు పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చెట్ల నీడలో స్నేహపూర్వకంగా గోరింటాకు సేకరించుకొని, పరస్పరంగా చేతులకు రాసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.గోరింటాకు వల్ల చర్మానికి చల్లదనమిచ్చే లక్షణాలుండడమే కాకుండా, ఇది మన పౌరాణిక, సాంప్రదాయ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పాల్గొన్న మహిళలు అభిప్రాయపడ్డారు. చిన్నారులు, యువతులు, వృద్ధులు సైతం ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని, చిన్నప్పుడు అనుభవించిన గోరింటాకు జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గోరింటాకు కథ పేరుతో ఓ కవితను వారు అందరితో పంచుకున్నారు. గోరింటాకులో దాగిన ప్రేమ, అనుబంధం, స్నేహం, సంస్కృతి అందంగా ప్రతిఫలించేలా ఈ కవిత ఆకట్టుకుంది:గోరింటాకు కథ:చెల్లలు చప్పుడుతో చల్లని మజిలీ,చెట్ల నీడలో ఊయల దూకే క్షణాలీ,చిన్నని చేతిలో గోరింటాకు పూస్తే,అదో ప్రేమలిపిన రంగుల విన్యాసీ!ముద్దు పెట్టే అమ్మ చేతుల హత్తు,గీతల్లో దాగిన ఆశల బొమ్మ,నవనవలలా మెల్లగా పరిమళించు,గోరింటాకే చింతించని ప్రేమ పదము.పెళ్లికూతురు చేతుల్లో గాఢమైన రేఖ,అది ఆమె జీవితంలో మొదటి ప్రేమ కథ.స్నేహితుల నవ్వుల మధ్య గోరింటాకు పాట,మనసులో నిలిచిపోయే నిత్య జ్ఞాపకం ఆహ్వాత.చలికాలంలో వేడి మెత్తని ప్రేమ,వేసవిలో చల్లదనం కలిగించే స్నేహం.రంగులోనే కాదు, బంధంలోనూ బలంగా నిలిచే,గోరింటాకే మన సంస్కృతికి మణిమకరందమే!ఈ కార్యక్రమంలో ట్వింకిల్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ వడ్డేపల్లి సునీతా దేవి, ఇతర కాలనీవాసులు పాల్గొని గోరింటాకు వేడుకలను సంతోషంగా ఆస్వాదించారు.సంస్కృతిని గుర్తు చేస్తూ, అనుబంధాలను మరింత గాఢం చేసే ఈ పండుగ మహిళల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రతి సంవత్సరం ఇలాగే ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఆకాంక్షను వారు వ్యక్తం చేశారు





## ప్రజా అభిమాన నేత వైయస్సార్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 08** పేదలకు పెన్నిధిగా పాలన నిర్వహించి, ప్రజాభిమాన నేతగా చిరస్థాయిగా గుర్తుండే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు.పురపాలక కేంద్రంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ ,యువజన మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై డాక్టర్ వై,ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత పెంచిన నాయకుడని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనునిత్యంపాటుపడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆయన అన్నారు. ఆయన చూపించిన పాలన ప్రతి నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ్ కుమార్ మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ యువజన నాయకులు కీర్తి సంజీవ, నల్ల నగేష్, కొమ్ము లక్ష్మణ్, ఎజాస్ , పెంటనవీన్, కుక్క అరుణ్ , చీరాలశ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు కంది విత్తనాల చిరు సంచులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

**మిర్యాలగూడ నవభూమి జూలై 8:–** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి మండల రైతులకు ఎన్ఎఫ్ఎస్ఎం స్కీం కింద చిరు సంచుల కంది రకాలు ఎల్ఆర్జి 52, పిఆర్జి 176, పిఆర్జిఎల్ఆర్ 105 రకాలను ఉచితంగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ రైతులకు పంపిణీ చేశారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, మలి కాంతారెడ్డి, ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదానాయక్, మాడ్గులపల్లి, వేములపల్లి, అడవిదేవులపల్లి మండల వ్యవసాయ అధికారులు శివరాం, ఋష్యేంద్రమణి, జి.సరిత, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా మెహ్రీన్, ఏఈవోలు సైదులు, పార్వతి, ప్రియాంక, నరేష్, లావణ్య, రమేష్ రెడ్డి, అఫ్రీన్, రైతులు పాల్గొన్నారు




### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

## గృహహింస చట్టంపై పూర్తి అవగాహన

**సిరిసిల్ల జులై 8 నవభూమి బ్యూరో** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గృహహింస చట్టం పై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం 19వ వార్డు మహిళా సోదరీమణులతో పంచాయతి రాజ్ అతిధి గృహము గోపాల్ నగర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి సదస్సులో గృహహింస కు గురికాబడిన మహిళలు వారిని ఎలా రక్షించేందుకు ఏ రకమైన చట్టాలు ఉన్నవి వాటి నీ ఏ విధంగా ఉపయో గించుకోవాలో మహిళలకు పూర్తిగా అవగాహన కల్పించడం జరిగినది అందులో భాగంగా ఇట్టి చట్టాన్ని దుర్వినియోగం కూడా చేయరాదు నిజంగా గృహ హింసకు గురైన మహిళలు న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించినచో ఉచితంగా న్యాయవాదుల ను నియమించి వారి కి తగు సహాయం చేసి వారికి న్యాయం జరిగే విధంగా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తదని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్ గారు అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు డిఎల్ఎస్ఎ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఈ జ్యోతి లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు గుర్రం ఆంజనేయులు న్యాయవాదులు గంట్యాల భూమేష్ కడగండ్ల తిరుపతి మహిళా న్యాయవాదులు అరుణ అలేఖ్య అనూష మరియు సిరిసిల్ల పట్టణములోని మహిళ లు పాల్గొనడమైనది.



# రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలి



**సిరిసిల్ల జులై 8 నవభూమి బ్యూరో** సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద జీవో కాపీల దగ్ధం కార్మికుల పని గంటలు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 5 వ. తేదీన జారీ చేసిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ పెట్టుబడిదారులు , కార్పొరేట్ల లాభాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీలకి గురి చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని 10 గంటలుగా మార్చి జారీ చేసిన 282 జీవోను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆచరణలో మాత్రం బిజెపి అనుకూల విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుందని కార్మికులకు సంబంధించి షెడ్యూల్డ్ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వంపై నయా పైసా భారం పడనటువంటి కనీస వేతనాల జీవోలను సవరించకుండా పని గంటలు పెంచుతూ జీవో తీసుకురావడం జరిగిందని ఈ జీవో కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని జూలై 9న కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణ కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో హాజరై కార్మిక వర్గ ప్రతిఘటనను ప్రభుత్వాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య , సిఐటియు నాయకులు జిందం కమలాకర్ , బాలయ్య , రాజయ్య , దేవరాజు , లక్ష్మి , మమత పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు




**ఎల్లారెడ్డిపేట జూలై 08 నవభూమి:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)- కావేరి మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా ఈ క్రింది విషయాలు చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షులు హాజరుకావడం జరిగింది.ఇదిరా మహిళా శక్తి ఉద్దేశం-లక్ష్యాలు,సంఘటిత నిర్మాణం,ఆర్థిక చేకూర్పు,వ్యవసాయ ఆధారిత జీవనోపాధులు,వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు,మానవభివృద్ధి, విజయం సాధించిన మహిళల గుర్తింపు,వి.ఓ/యం.ఎస్ ల ఉత్తమ కార్యక్రమం గుర్తింపు.సాధించిన ప్రగతి-భవిష్యత్ ప్రణాళిక వంటి వాటి పై చర్చించడం జరిగింది.సంఘాలలో ఉండి బ్యాంక్ లింకేజ్ లో ఆర్థికంగా ఎదిగిన మహిళా సభ్యులను సీనియర్ సి.ఆర్.పి.లను గత సంవత్సరంలో మహిళా శక్తి లో స్త్రీనిధి నుండి అప్పులను తీసుకున్న సభ్యురాలును,సి.ఐ.ఎఫ్ నుండి ఐస్క్రీమ్ కోసం తీసుకున్న సభ్యురాలను, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ తీసుకున్న సభ్యురాలను, ఎంటర్ప్రైసెస్ సభ్యురాలను, మార్కెటింగ్ చేసిన సభ్యురాలును,స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సభ్యురాలును,బి.సి పాయింట్ సఖ్యరాలిని, పి.ఎమ్.ఎఫ్.యమ్.ఈ తీసుకున్న సభ్యురాలును సాల్వాతో డివియం,మండల సమాఖ్య అధ్యక్షురాలు చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివియం రవీందర్, ఏపియం మల్లేశం,సీసీలు నాయక్,దేవేందర్, నాగరాజు,సుధాకర్, రమణ,బి.పద్మ,యమ్. పద్మ,కార్యదర్శి రమ, కోశాధికారి భార్గవి, అకౌంటెంట్ రమ పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట జూలై 08 నవభూమి:** ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజల కోసం ఆయన తెచ్చిన సంక్షేమ పథకాలను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇప్పటివరకు వాటిని కొనసాగించడం జరుగుతుందన్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు 108. అంబులెన్స్ సౌకర్యం ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటిని కొనసాగించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందన్నారు మన ప్రాంతంలో మిడ్ మానేరు ప్రాజెక్టు కట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శులు లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి మిండే శ్రీనివాస్ వంగ మల్లారెడ్డి గంట బుచ్చగౌడ్ నంది కిషన్ బండారి బాల్ రెడ్డి రోడ్డ రామచంద్రం పొన్నాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**సిరిసిల్ల జులై 8 నవభూమి బ్యూరో** కోనరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు 1 కి కిలో బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు రీ ఎంబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, సెల్ జిల్లా కార్యదర్శి నాలుక సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, డైరెక్టర్లు మాంధాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్, సీనియర్ నాయకులు ముదాం ప్రదీప్, మధుకర్ రెడ్డి, బొర్ర రవి, ములిగే నవీన్, నక్క నవీన్, పాకాల వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణ కాంగ్రెస్ నాయకులు, అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పల్లె రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమానికి పథకాలను తీసుకొచ్చిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్, గోపతి బానేష్,గోపు రాజం,రామ కృష్ణ,బొద్దుల ప్రేమ్ సాగర్,పసరకొండ కృష్ణ,గోళ్ళ మల్లేష్,రామ్ సాయి, రవీందర్,గూడ సత్తయ్య, లచ్చులు, మహిళ నాయకురాళ్లు పందుల సునీత, కమల,జాలిగపు రాజేశ్వరి, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా దక్కదు:ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మహబూబాబాద్ టౌన్ జూలై 8, నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చడమే కాకుండా, ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చుకుంటోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా సోమ్లాతండా లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కూడా నిర్వహించారు.రాష్ట్రంలో ప్రజలే ఏర్పరచుకున్న ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వం పేదల ఆర్థిక సుస్థిరత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఉపముఖ్యమంత్రి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గానీ, అసెంబ్లీ ఎన్నికల్లో గానీ టీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదని స్పష్టం చేశారు. గత పాలనలో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పది ఎకరాలకు కూడా నీళ్లు అందలేదని విమర్శించారు. వాస్తవాలు వెలుగులోకి వస్తుండటంతో టీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.కృష్ణా, గోదావరి జలాల వినియోగంపై అసెంబ్లీలో చర్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సీఎం కేసీఆర్ అసెంబ్లీలోకి వచ్చి లెక్కలతో చర్చించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చేసిన ప్రకటనలను గుర్తు చేస్తూ, రాష్ట్రం ఏమైనా పర్వాలేదు, కృష్ణా గోదావరి నీళ్లు వాడుకోండి అన్న ఆయన మాటలే ఆధారమన్నారు. ఇప్పుడు అసలు విషయాలపై అసెంబ్లీలో చర్చించాలంటే తప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రానికి నీటి విషయంలో జరిగిన అన్యాయాన్ని ఆధారాలతో వివరించారని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు కోతలున్నాయని ఆరోపణలు చేసే టీఆర్ఎస్ నేతల్ని ఎదుర్కొంటూ, ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19,162 మెగావాట్లకు చేరినప్పటికీ ఎక్కడా కోతలు లేకుండా సరఫరా కొనసాగుతోందని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందుతున్నదని తెలిపారు. విద్యుత్ సంస్థలకు ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు చెల్లిస్తున్నట్లు వివరించారు.రైతులకు తాము మూడు నెలల్లోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రుతుపవనాల ప్రారంభంలో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను ఖాతాల్లో జమ చేశామని వివరించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ పాలన వ్యవసాయ రంగాన్ని




మరింత బలోపేతం చేస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలపడే దిశగా చర్యలు తీసుకున్నామని, ఈ నెల 12 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ చేపట్టనున్నామని తెలిపారు.గిరిజనుల అభివృద్ధి కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించామన్నారు. పోడు రైతులకు సోలార్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్పు వ్యవస్థలు, అవకాడో, వెదురు మొక్కలు ఉచితంగా అందించేందుకు రూ.12,600 కోట్లు కేటాయించామన్నారు. విద్యార్థుల కోసం 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో కూడిన పాఠశాలల నిర్మాణానికి ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్లు మంజూరుచేసినట్టు తెలిపారు. భూమిలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ప్రతి కూలీకి సంవత్సరానికి రూ.12,000 చొప్పున జమ చేస్తోందన్నారు. ధాన్యానికి రూ.500 బోనస్, రైతులకు బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సభలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కూడా నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్లు పంపిణి

**రామగిరి జులై 08 నవభూమి న్యూస్:**కల్వచర్లలోని మారుతినగర్ వాస్తవ్యులు కీ?శే? సౌమిత్రి నారాయణచార్యులు (శాస్త్రులు అయ్యగారు), విశ్రాంత ప్రభుత్వపాఠశాల ప్రధానాచార్యులు, పంచాంగ, వాస్తు సిద్ధాంతి స్మారకార్థం వారి కుమారులు హైదరాబాద్ చిలుకలగూడ కట్టామైసమ్మ-పోచమ్మ ఆలయ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలాచార్యులు కల్వచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఆరు బుక్కులు, రెండు పెన్నులు చొప్పున 600 నోటుబుక్కులు, ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థికి మూడు బుక్కులు చొప్పున 200 బుక్కులు మొత్తం 800 బుక్కులు 200 పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతశ్రేణిలో ఉతీర్ణులవ్వాలని, పోయినసారి లాగానే పదిలో ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురికి ఐదువేలు, మూడు వేలు, రెండు వేలు నగతి బహుమతిగా స్వాతంత్ర దినోత్సవం రోజున



అందజేస్తానని తెలియజేశారు. వారు అందజేసిన నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్లను ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవళ్ళ వనజ, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుంట వెంకటేశం, గుండేటి సత్యనారాయణ, మల్లారం శంకర్, ఆడెపు రవి, పిఈటి దేవేందర్ ల ద్వారా విద్యార్థిని, విద్యార్థులు పంపిణీ చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**కాటారం,జూలై 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మంగళవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక ఆద్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పట్ల,వ్యాధుల పట్ల,ఆరోగ్యం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.భోజనానికి ముందు,తర్వాత హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో ప్రత్యక్షంగా నేర్పించారు.శానిటేషన్,వంటశాల ను తనిఖీ చేసి, పరిశీలించి పరిశుభ్రత గురించి తెలియజేసారు. విద్యార్థులకు వేడి ఆహారాన్నే ఇవ్వాలని,వంట పాత్రల పై ఎప్పటికీ మూతలు ఉంచాలని,త్రాగు నీరు వాడే పాత్రల పై కూడా ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేసారు. హాస్టల్ ఆవరణలో దోమలు పుట్టకుండా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, విద్యార్థులు దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,ఏంఎల్ఎచ్ పి డాక్టర్ గీత,ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.స్వామి, హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్






సమ్మయ్య,విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలు,హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు సౌందర్యానికే కాదు..ఆరోగ్యానికి మంచిది

**కాటారం,జూలై నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున మండల కేంద్రంలోని గారెపల్లి లో మహిళలంతా ఒకచోట చేరి ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకుతో సంబరాలు చేసు కున్నారు.ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు మొదటగా గోరింట చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆకులను దంచి మెహంది కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నారు.ఒకరి చేతులకు ఒకరు పెట్టుకుంటూ హడావుడి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆషాఢ మాసం ముగిసే సరికి ఒక్క సారైనా గోరింటాకును పెట్టుకోవాలని అన్నారు. గోరింటాకులో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు.మెహంది వేళ్లకు పెట్టు కోవడం వలన గోళ్ళు పెలుసుబారి పోకుండా కాపాడుతాయి అని,గోరింటాకు చెట్టు యొక్క పూలు,వేర్లు,బెరడు,విత్తనాలు కూడా ఔషధ గుణాలు కలిగి ఉంటాయని,వీటితో శరీరంలో ఏర్పడే ఎన్నో రకాల వ్యాధులను నయం చేసు కోవచ్చని అన్నారు.నెలకోసారి గోరింటాకు ముద్ద ను తలకు ప్యాక్ చేసుకుంటే జుట్టు బల పడుతుందని అన్నారు.గోరింటాకులో మంచి ఔషధ గుణాలు ఉంటాయని,ఇది పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయం మాత్రమే కాకుండా వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల సంభవించే శరీర రుగ్మతలను తొలగించే చక్కటి ఔషధం అని,అందుకే ఆషాఢ మాసంలో గోరింటాకును తప్పకుండా పెట్టు కొంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మ ప్రమీల,బొమ్మన కరుణ,సంతోషం సంధ్య,రత్న సంధ్య,పడకంటి అంజలి,బొమ్మన జమున,బొమ్మన రాజేశ్వరి, సంధ్య,మేకల శ్యామల,బండం వసంత,శనిగరం సుజాత,శనిగరం లక్ష్మీ,సుజాత,పోటు లక్ష్మీ, పోతరాజు పద్మ,బొమ్మన పద్మ,బెల్లంకొండ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి

**మహదేవపూర్, జులై 08, నవభూమి** కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై తమాషారెడ్డి అన్నారు. మత్తుకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందని, యువత గాంజా గుట్కా, గుడుంబా వంటి వాటికి




దూరంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తూ, అంతేకాకుండా ప్రతి గ్రామంలోని వివిధ గోడలకు మత్తు పానీయాల గురించి వాల్ కొటేషన్ లను వ్రాయిస్తూ, ప్రతి గ్రామంలో మన ఊరు-మన పోలీస్ అనే విధంగా ఒక పోలీస్ గ్రామ పోలీస్ అధికారిని నియమిస్తూ, అట్టి గ్రామ పోలీస్ అధికారి గ్రామంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి న్యాయం చేకూర్చేలా ఉండాలని వారి పేర్ల తో కూడిన ఫోన్ నెంబర్లు కూడా గోడలపై వ్రాయించారు. ఆయా గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఆయా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు

## ముస్తాబాద్ బాబా దేవాలయంలో 10న గురుపౌర్ణమి వేడుకలు

**విజయవాడ - జులై 8:-** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు





చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజాయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

## మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందన

### డ్యూయల్ డెస్క్ బెంచీల పంపిణీ చేసిన - తక్కలపల్లి బుచ్చిబాబ




**వర్ధన్నపేట జులై 8 (నవ భూమి)**వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి భారతి విద్యా భవన్ విద్యాసంస్థల అధినేత తక్కలపల్లి బుచ్చిబాబు పాఠశాలకు(సుమారు రు. 100000 విలువ గల) 21 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ మేడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తాను చదువుకున్న నాటి తరగతి గదులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసి ప పోవడం జరిగింది మరియు గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మండల ద్వితీయ స్థానం రావడాని ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందిస్తూ వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు పూర్తిస్థాయిలో 300 డైరీలను పాఠశాల ఫోటోతో ముద్రించి అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది గతంలో ఈ పాఠశాల కొరకు ఏర్పాటుచేసిన గ్రంథాలయ పుస్తకాలను వాటికి కావలసిన రీడింగ్ బెంజ్ ఇతరత్రా సౌకర్యాలను గుర్తుచేస్తూ మరి ఏ సౌకర్యాలు కావాలన్నా పాఠశాలకు అందజేస్తారని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ మిత్రులు ఆప్ కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి,జులై 8,నవభూమి న్యూస్:-**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మూడవ వార్డులో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమి



పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పట్టణంలోని పలు వార్డులలో రోడ్డు నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయినట్లుమాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కాటారం,జూలై 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామం లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో రేపు గురువారం రోజున గురు పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించ బడునని ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేసారు.శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం ఉదయం 6 గంటలకు నవవిధ ద్రవ్యములతో అభిషేకం,సహస్ర నామ అర్చన ఉంటుందని,అలాగే ఉదయం 9.30 గంటల నుండి భజన కార్యక్రమం ఉంటుందని, అనంతరం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం, తదుపరి ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేయడం జరుగు తుందని తెలిపారు.మధ్యాహ్నం ఒంటి గంట నుండి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నాడు.కావున అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ ప్రజలు,భజన భక్తులు,మహిళలు పాల్గొని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి సంపూర్ణ అనుగ్రహం పొందగలరని ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ తెలియజేశారు. కాటారం మండలంలోని అన్ని గ్రామాల భజన భక్తులు,భజన మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సన్నిధిలో జరిగే భజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.



## నేడు జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**కాటారం,జూలై 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. జూలై 9 బుధవారం రోజున దేశ వ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను కార్మిక,కర్షక వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరాడు.మోడీ ప్రభుత్వం "ఆత్మ నిర్భర్ భారత్" లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల న్యాయమైన చట్టాలకు తూట్లు పొడిచారు అని పేర్కొన్నాడు. దీనికి నిరసనగా జులై 9, 2025 న కార్మిక లోకం ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతూ తమ శ్రేణులను ఆ సమ్మెలో పాల్గొనాలని పిలుపు ను ఇస్తున్నాం అన్నారు.అయితే ఒక్కరోజు సమ్మెలకు ఇప్పటి కైనా ముగింపు పలకాలని ఈ సమ్మెలు "సుదీర్ఘ సమ్మె ల"కు మార్గం కావాలని స్పష్టం చేస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా గల అశేష సంఘటిత – అసంఘటిత రంగ కార్మికుల న్యాయ మైన కోర్కెల సాధనకు ఈ సమ్మె నిలబడాలని, తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థకు రేపు చేపట్ట బోయే సమ్మె "శాశ్వత ముప్పుగా" నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరాడు. అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి,కార్మికచట్టాలకు బలం చేకూరుతుందని,కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగులు వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భావిస్తున్నదన్నారు.కావున అన్ని వర్గాల కార్మికులు,కర్షకులు సమ్మెలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం





**కాటారం,జూలై 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో వర్షాల వల్ల వరదలు వస్తె తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పైప్ లైన్ లీకేజీ లను అరికట్టుట,వాటర్ ట్యాంకులు శుభ్రం చేయుట గురించి,గేట్ వాల్స్ కు మరమ్మతు లు చేయడం తదితర అంశాల పై అధికారులతో చర్చించినట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో కాటారం తహసీల్దార్ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,ఇరిగేషన్ ఏఈ,హౌసింగ్ మరియు పంచాయతీ రాజ్ ఏఈ లు,కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

**పాలకుర్తి నవభూమి జూలై 08** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మంగళవారం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న,మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మధార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్,పెనుగొండ రమేష్, కామారపు సునీల్,గుగ్గిళ్ల ఆదినారాయణ,ఏలూరి యాకన్న,మేడారపు సుధాకర్, సలేంద్ర శ్రీనివాస్,మైనార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.





# ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరణ

**మహాముత్తారం జులై 8 నవభూమి:** మహాముత్తారం పాఠశాలల సముదాయ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా జాటోత్ రామ్ సింగ్ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కాంప్లెక్స్ పరిధి పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంతా కలిసి ఆయనను సన్మానించారు. అలాగే మధ్యలో బడి మానివేసిన యువతి యువకులకు విద్యానందించేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్ మంజూరి అయ్యిందని, తద్వారా మండలంలోని యువతీ యువకులు పదవ తరగతి ఇంటర్ పరీక్షలు ఒకే సంవత్సరంలో రాసి ఉత్తీర్ణత సాధించవచ్చున్నారు. ఈవిద్య విధానం ద్వారా గతంలో పదవ తరగతి ఫెయిల్ అయిన వారు మళ్లీ పదవ తరగతి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సాధించిన విద్యార్హత రెగ్యులర్ చదువులకు సమానంగా అర్హత కలిగి ఉంటుందని అన్నారు. మహాముత్తారం ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీ సెంటర్ నుండి పరీక్ష రాయాలనుకునే వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాముత్తారంలొ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు.



ఎస్సీ ఎస్టీలకు దివ్యాంగులకు ఫీజు రాయితీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చేకూరి ప్రభాకర్, నిమ్మగూడెం పాఠశాల హెచ్ఎం పాపయ్య, కొత్త ముత్తారం పాఠశాల హెచ్ఎం సంతోష్, పోలంపల్లె పాఠశాల హెచ్ఎం తిరుపతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఏ తిరుపతి, లావుడ్య ప్రకాష్, అజ్మీర్ రవీందర్, మంజుల, దేవి సింగ్, అనిల్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పాలకుర్తి నవభూమి జూలై 08** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు...జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతకింది ఉపేందర్ అధ్యక్షతన,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహనకై ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు, పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి ఎన్నికల ఇంచార్జ్ పల్లా సుందర్ రాంరెడ్డి,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,ముత్తారం గ్రామ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్, పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య మంగళవారం ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలి అని పిలుపు నిచ్చారు.ఎర్రబెల్లి దయాకర్ రావు ముత్తారం గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే ముత్తారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సోమ్లా నాయక్ మాజీ సర్పంచ్,కర్రే రవీందర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్,గ్యార ఏళ్లయ్య బీఆర్ఎస్ పార్టీ ముత్తారం గ్రామ మాజీ కార్యదర్శి,కునూరు మధు మండల నాయకులు,కుమార స్వామి మాజీ వార్డు మెంబర్,పొడిశెట్టి సురేష్ బీఆర్ఎస్ ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షులు,గాదరి సోమేశ్ యూత్ కార్యదర్శి,గ్యార సిద్దార్థ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్,భూక్యా నరేష్,బీసు నారాయణ,బొమ్మగాని వెంకన్న, కల్వల గోవింద రెడ్డి,ఉండాడి యాకయ్య,భూక్యా బాలు, చింతకుంట్ల మైసయ్య, వేముల రాములు,గ్యార ఐలయ్య, గ్యార సమ్మయ్య, గ్యార ప్రభాకర్,కార్తీక్,రాజేష్,భూక్యా రాజు,భూక్యా నరేష్ ముత్తారం గ్రామ





బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సోషల్ మీడియా,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ

**భూపాలపల్లి/ మహాముత్తారం జులై 8 నవభూమి:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం వరకు నేడు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా నిన్న ర్యాలీని నిర్వహించారు. ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 50 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి వేగవంతం చేస్తున్న తరుణంలో వాటి రద్దును డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో ఉపాధ్యాయ ఉద్యోగుల కార్మికుల కర్షకుల ఐక్యతగా మద్దతు తెలపడం జరుగుతుంది. ముఖ్యంగా బ్రిటిష్ వారి హాయంలో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ 1926 చట్టం, కనీస వేతనాల చట్టం 1947, సామాజిక భద్రతా చట్టము వగైరా చట్టాలను రద్దు చేయడానికి, ఇదే సమయంలో ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు మద్దతుగా ఈ ప్రభుత్వము కంకణం కట్టుకుందన్నారు. ఇలాంటి తరుణంలో 50 కోట్ల మంది కార్మికుల జీవితాలు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి



కాబట్టి ఈ నాలుగు లేబర్ కోళ్లలో పొందపరచిన చట్టాలను మరియు హక్కులను కాపాడుకోవాలంటే పోరాటాలు తప్ప వేరే మార్గం లేదన్నారు. ఇంకా దేశంలో ఎమర్జెన్సీని తలపించే అనేక రకాల అప్రజా స్వామీక విధానాలను కొనసాగిస్తూ మొత్తం పబ్లిక్ రంగాన్ని లేకుండా చేసి ప్రైవేటీకరణ చేసే దిశలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. కాబట్టే దేశవ్యాప్తంగా ఒక కార్మిక సంఘాలే కాకుండా కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఉపాధ్యాయులతోపాటు సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి అందరు కూడా ఒక్కతాటిపైకి వచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భాగస్వామ్య సంఘాలైన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సేవా నాయక్, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్, యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, ఏఐఎఫ్యూ జిల్లా బాధ్యులు చంద్రగిరి శంకర్, ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు మొలుగూరి మొగిలయ్య, తో పాటు మీరన్న మల్లికార్జున్, ప్రభాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి లిఫ్ట్ మోటర్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన మంత్రి జూపల్లి

**కల్వకుర్తి,జులై 8,నవభూమిన్యూస్:**–గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఎల్లూరు గ్రామంలోని రేగుమాన్ గడ్డ వద్ద మహాత్మాగాంధీ – కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా చేపట్టిన ఎల్లూరు పంప్ హౌస్ లో మోటర్ ను స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.ఎంజీఎల్ఐ ప్రాజెక్ట్ లో భాగంగా ప్యాకేజీ 28, 29 %డ% 30 క్రింద ఉన్న ఎల్లూరు,సింగోటం,జొన్నల బొగుడ,గుడిపల్లి గట్టు జలాశయాలను నింపి ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయనున్నారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి కూడా ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేకపోయిందని అన్నారు.పాలమూరు – రంగారెడ్డి, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఏ ప్రాజెక్ట్ లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.కాగితాలపై జిల్లా ఆయకట్టును 4.60 లక్షల ఎకరాలకు పెంచారు తప్ప నీటి విడుదలకు అవసరమైన పనులు చేపట్టలేదని తెలిపారు.కాలువల్లోనీటి ప్రవాహ సామర్థ్యం పెంచలేదని,మోటర్లు ఏర్పాటు చేయలేదని, 5 మోటర్లలో 2 మోటర్లు కాలిపోయిన పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.ఈ జిల్లా ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అప్పటి సీయం కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావును ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పుడు సాగునీటి ప్రాజెక్ట్ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని వెల్లడించారు.పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు నీరందస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,డా.రాజేష్ రెడ్డి, మెఘారెడ్డి,సీఈ విజయభాస్కర్ రెడ్డి,ఎస్ఇ సత్యనారాయణ రెడ్డి,ఈఈలు శ్రీనివాస్ రెడ్డి,మాణిక్ ప్రభు,చంద్రవేఖర్,మరళీ,తదితరులు పాల్గొన్నారు.





## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు..వాటిని కాపాడుకోవడం మన బాధ్యత







**కల్వకుర్తి,జులై 8,నవభూమిన్యూస్:**–కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పీకేఆర్ ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిసహకారంతోశంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు నాల్గు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నాయి.శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి గారు మాట్లాడుతూ...మనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైన అంశం అని, వాటిని నిర్లక్ష్యం చేయొద్దని,ఎలాంటి కంటి సమస్య ఉన్న పరిష్కారం చూపెదిశగా కంటి వైద్య శిబిరం సేవలు కొనసాగుతున్నాయని,గత నాలుగు రోజుల నుండి దాదాపు 3000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శిచారని,2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించండం జరిగిందని,వీరిలో 120 మందికి పైగా పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లు ఎంపిక చేయడం జరిగిందని,వీరితో పాటు దాదాపు 1300 మందికిపైగా ఉచితంగాకంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని,ఆదివారం వరకు కొనసాగనున్న ఉచిత కంటి శిబిరం సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,గణేష్,యాదయ్య,రమేష్ నాయక్,శేఖర్, రాఘవేందర్,శ్రీపతి,శ్రీను,నాగిళ్ల శివ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి,జులై8,నవభూమిన్యూస్:**– కల్వకుర్తి పట్టణంలోమంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుబీ– అనంతరం కాంగ్రెస్ నాయకులు బస్టాండు సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,జమ్ముల శ్రీకాంత్,చంద్రకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాప్టాప్ని బాధితుడికి అప్పగించిన ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి,జులై 8,నవభూమి న్యూస్:**– నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని సిమ్మో కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ యజమాని బలవంత రెడ్డికి చెందిన లాప్టాప్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ చిరంజీవి నది దర్యాప్తు చేసి యజమానికి ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించిన కానిస్టేబుల్ లను ఎస్ఐ మాధవరెడ్డి అభినందించారు.



## ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన ఊరుకొండ మండల బిజెపి నాయకులు

**కల్వకుర్తి,ఊరుకొండ,జూలై 8,నవ భూమిన్యూస్:**–ఊరుకొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలోరైతులు ఆరుకాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటకి బోనస్ రానందున,రైతులు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా ప్రభుత్వం పరిశీలించి తక్షణమే క్వింటాకి 500 రూపాయలు బోనస్ విడుదల చేయాలనికోరుతూ ఊరుకొండమండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,జర్నల్ సెక్రటరీలు పరుశురాం,బ్రహ్మచారి,ఉపాధ్యక్షులు శివ ప్రవీణ్ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు రాములు,కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి,యువ మోర్చా అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి,నీలకంఠేశ్వర్ రెడ్డి,ధర్మ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,రవి రమేష్ ముత్యాలుసందీప్ ఆంజనేయులు బాలస్వామి గౌడ్ అఖిల్తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

